# మల్లెలు నవ్వాయి

"శైలూ ! ఓ శైలజాదేవీ !" గావు కేకలు పెడుతూ వచ్చాడు మురళి. సమాధానమేదీ ? వంటింట్లోకి తొంగి చూశాడు.

నిశ్శబ్దంగా తనపని యేదో చూసుకుంటోంది శైలజ.

"ప్రతిదినం చిరునవ్వుల పువ్వులను చిందిస్తూ యెదురు వచ్చేదానవు, ఈ దినం యీ దీనుని మరచిపోవడానికి కారణం తెలుసుకోవచ్చా ?" అన్నాడు మురళి.

సమాధానం లేదు.

"మూగనోము పట్టావేమిటీ ?"

శైలజ గిన్నెలో నీళ్ళను విసురుగా పెరట్లోకి పారబోసింది. అడ్డంగావున్న మురళి ప్యాంటుపై కొద్దిగా నీళ్ళు పడ్డాయి.

"హతోస్మి !" ప్రక్కకు తప్పుకున్నాడు.

"నిరాయుధునితో యుద్ధం చేయడం న్యాయం కాదు" అన్నాడు నవ్వుతూ.

సమాధానం లేదు. ఎంతసేపని తానే మాట్లాడగలడు. విసుగ్గా తన రూములో కొచ్చి పడ్డాడు. శైలజ కాఫీ తీసుకొచ్చి బల్లపైన పెట్టింది.

"దార్లో కొచ్చావా ?" అన్నాడు మురళి చిరునవ్వుతో.

"మీ రింత ఇది అనుకోలేదు."

నవ్వుతున్న మురళి నోరు ఠక్కున మూత పడింది.

"అంత మతిమరుపా ? లేక నిర్లక్ష్యమా ?"

" .........."

మౌనంగా ఉండడం ఈసారి మురళి వంతయింది.

"కావాలనే చేశారేమో !"

"..........."

"బుద్ధి పోనిచ్చారు కాదు ! మగబుద్ధి !"

" ............. "

"కట్టుకున్న భార్యనే మర్చిపోయేటంతగా మైమరచి పోవడమా ? మాట్లాడరేం ?"

"రాణీవారు మాట్లాడుతున్న విషయమేదో బోధ పడటం లేదు."

"మీ తమ్ముడు వస్తున్నాడటగా ! నాతో చెప్పకూడ దేమిటీ ?"

"ఇప్పుడు చెబుతున్నాగా ? మా తమ్ముడు వస్తున్నాడు. ముందుగా చెప్తే కిరీటం పెట్టేదానివా ?"

"మీకా భయం అక్కర్లేదు. అట్ట కిరీటం కూడా పెట్టను. పోనియ్యండి. మీ తమ్ముడెలా వుంటాడండీ ? మన పెళ్ళికి కూడా రాలేదుగా !"

---

ప్రథమ బహుమతి రూ. 50

ఆర్. వి. చలపతి
బి. యస్. సి. రెండవ సంవత్సరం,
ప్రభుత్వ కళాశాల, చిత్తూరు.

"చూద్దువు గానీ! అన్నట్టు మరో విషయం! ఇంకొక మిత్రుడు కూడా వస్తున్నాట్ట. ఇద్దరూ మిలిటరీ ఆఫీసర్లే. ఎలా చేస్తావో! అతనికి యెవరూ లేరట. చిన్నప్పుడే యిల్లు వదలి వచ్చేశాట్ట." అన్నాడు మురళి.

శైలజకు తనచిన్నతనంలోనే ఇల్లు వదలి పారిపోయిన అన్నయ్య గుర్తుకు వచ్చాడు. శైలజ ముఖంలోకి పరీక్షగా చూశాడు మురళి.

* * *

మర్నాడు శైలజా, మురళీ రైల్వే స్టేషనుకెళ్ళారు. రైలు దిగుతున్న ఇద్దరు మిలిటరీ వాళ్ళలో తనతమ్ముడిని కౌగిలించుకున్నాడు మురళి. అన్నకన్నా పొడుగ్గా బలంగా వున్నాడు తమ్ముడు చంద్రం. అతని స్నేహితుడైన శ్రీపతితో కరచాలనం చేశాడు మురళి. నలుగురూ ఇంటికి వచ్చారు. క్రొత్త వ్యక్తి వుండటం శైలజకు సంకోచంగా వుంది.

*With best compliments from*

# The Vulcan Insurance Company Limited,

(H. O. BOMBAY) (Estd. 1919.)

Transacts :

FIRE, MOTOR, MARINE AND OTHER MISCELLANEOUS INSURANCES.

**Total Assets : Exceed Rupees One Crore.**

Branch Office :

23/136 A, Eluru Road,

Governorpet :: VIJAYAWADA-2.

Phone No. **5899.**

Branch Manager :

**Sri C. VENKATARATNAM, B. A.,**

Regional Office for South :

58/59. North Beach Road, MADRAS-1.

**(Phone : 22027)** **(Grams : VULINCO)**

Regional Manager : Regional Secretary :

Sri A. CHOCKALINGAM. Sri N. S. VISWANATHAM.

Divisional Office : COIMBATORE.

**Branches :**

BANGALORE, ELURU, CALICUT, MADURAI AND TUTICORIN.

ఆ దినం రాత్రి, శ్రీపతి తన కథనంతా చెప్పుకొచ్చాడు.

"అప్పుడు మా చెల్లాయికి అయిదేండ్లు. నాకు ఎనిమిదేండ్లు, చాల చెడ్డ అలవాట్లుండేవి నాకు. ఒకసారి ఇంట్లో దొంగతనం చేసి పారిపోయాను. కొన్నేండ్లు బికారిగా గడిపిన తర్వాతనే మిలిటరీలో చేరాను."

శైలజ ఆశ్చర్యంగా వింటోంది.

"నేను, నా చెల్లెలు కలిసి తీయించుకున్న ఫొటో మాత్రం ఒకటి నా దగ్గరుంది. అది తప్ప నేను నా కుటుంబంలోని వారిని గుర్తుంచుకునే వస్తువు లేవీ లేవు." అతను ఆపాడు. ఆ ఫొటోను చూపాడు. శైలజ ఆత్రంగా చూసింది. సందేహం లేదు! అది తానూ, అన్నయ్యా కలిసి తీయించుకున్న ఫొటో! తన దగ్గర కూడా ఒక కాపీ వుండాలి. అయితే యితను....? తన అన్నయ్యా?

"అన్నయ్యా! " అని అరిచింది ఆనందంతో.

అతనూ గుర్తుపట్ట గలిగాడు.

"చెల్లాయ్!" అన్నాడు చెమర్చిన కళ్ళతో.

ఇక శైలజ ఆనందం చెప్ప నలవి కానిది!

అతనికి సపర్యలు చేయడంలో తమను మర్చిపోవడం చూచి, మురళి "నేనూ, మాతమ్ముడూకూడా వున్నాము. మమ్మల్ని మర్చిపోయావేం? అవున్లే! యేమైనా పుట్టింటి వారంటే అభిమానమే! అయినా అమ్మాయ్! ఈ అన్నయ్యలూ, అక్కయ్యలూ శాశ్వతంగా నీలో వుండరు. జీవితాంతం నీవు నాతోనే వుండాలి. తెలుసా!" అన్నాడు మురళి నవ్వుతూ.

"అబ్బబ్బ! మీతో మాట్లాడలేను సుమండీ" అంది శైలజ.

నాలుగు రోజులు ఆనందంగా గడిచిపోయాయి. వాళ్ళిద్దరూ వెళ్ళిపోయారు. ఆ దినమంతా శైలజ దేనికోసమో వెదకు తోంది.

"ఏం కావాలి, శైలూ!" అడిగాడు మురళి.

"నేనూ మా అన్నయ్య తీయించుకున్న ఫొటో నా దగ్గర కూడా వుండాలండీ!" అంది శైలజ.

"అది దొరకదు, శైలూ!"

"మీ రెలా చెప్పగలరు?"

"సారీ, శైలూ! నిన్ను చిత్తుగా మోసం చేశాం. శ్రీపతికి నా అన్నవాళ్ళెవరూ లేరు. అన్నా చెల్లెండ్ర ప్రేమానుబంధా లెటువంటివో అతనికి తెలియదు. తనకూ ఒక చెల్లెలితో ఆనందంగా గడపాలని వుందన్నాడట. అందుకని యీ ప్లాను వేశాం. అతను మీఅన్నయ్యకాడు. అలా నటించాడు. నేనే మన యింట్లో వున్న ఫొటోను అతనికి పంపాను. అతను యిప్పుడు చాల తృప్తిగా వెళ్ళాడు. అతను మీ అన్నయ్య కాదని తెలిసివుంటే నీ వింత ఆదరాభిమానాలు చూపగలిగే దానివా? చెప్పు!" అన్నాడు మురళి.

తోటలో మల్లెలు యీ కథ విని విచిత్రంగా నవ్వాయి.

***